


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
31-12-2025
పేజీలు: 02

# తెలంగాణ ఇంటర్ బోర్డు సంచలన నిర్ణయం..

# 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష!

వచ్చే విద్యాసంవత్సరం (2026-27) నుంచి ఇంటర్మీడియట్ గణిత పరీక్షా విధానంలో కీలక మార్పులు చేసేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న 75 మార్కుల పరీక్షా విధానానికి స్వస్తి పలికి, ఇకపై కేవలం 60 మార్కులకే రాత పరీక్షను నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా విద్యార్థులకు గణితం అంటే ఉన్న భయం పోగొట్టి, వారిపై అదనపు భారం పడకుండా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పు ప్రాథమికంగా ఎంపీసీ (MPC) మరియు ఎంఈసీ (MEC) విద్యార్థులకు వర్తించనుంది. కేంద్ర విద్యా సంస్థ అయిన సీబీఎస్ఈ (CBSE) తరహాలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టనున్నారు. రాత పరీక్షకు 60 మార్కులు కేటాయిస్తుండగా, మిగిలిన 15 మార్కులను ఇంటర్నల్ అసెస్మెంట్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను బట్టి కేటాయించనున్నారు. దీనివల్ల విద్యార్థులు కేవలం పరీక్షల సమయంలోనే కాకుండా, ఏడాది పొడవునా క్లాస్ రూమ్ యాక్టివిటీస్ మరియు ప్రాజెక్ట్ వర్కుల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుంది. ఇది విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, వారి వార్షిక గ్రేడింగ్‌లో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం ఎంపీసీ మరియు ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్-A, మ్యాథ్స్-B పేపర్లలో ఒకే రకమైన సిలబస్ అమలవుతోంది. అయితే, రాబోయే విద్యాసంవత్సరం నుంచి రెండు గ్రూపుల విద్యార్థులకు సిలబస్‌లో స్వల్ప మార్పులు చేయడంతో పాటు, వేర్వేరు ప్రశ్నపత్రాలను రూపొందించే ఆలోచనలో బోర్డు ఉంది. ఎంపీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు ఉపయోగపడేలా, ఎంఈసీ విద్యార్థులకు వారి భవిష్యత్తు కోర్సులకు అనుగుణంగా పాఠ్యాంశాలను తీర్చిదిద్దనున్నారు. దీనికోసం ప్రత్యేక నిపుణుల కమిటీని నియమించి కొత్త కరికులమ్‌ను సిద్ధం చేయాలని బోర్డు యోచిస్తోంది. ఈ నూతన



విద్యా విధానం అమలులోకి వస్తే రాష్ట్రంలోని లక్షలాది మంది ఇంటర్ విద్యార్థులకు పెద్ద ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా గణితం పేపర్ అంటే ఉండే ఒత్తిడి తగ్గి, విద్యార్థులు ఇతర సబ్జెక్టులపై కూడా దృష్టి సారించే వీలుంటుంది. కార్పొరేట్ విద్యాసంస్థల్లో మార్కుల వేటలో నలిగిపోతున్న విద్యార్థులకు ఈ ఇంటర్నల్ మార్కుల విధానం ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. త్వరలోనే దీనిపై ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని సమాచారం.



## రూ. 100 కోట్లు కొల్లగొట్టిన ఆటో డ్రైవర్ కథ

సినిమా రంగంలో అప్పుడప్పుడు కొన్ని చిన్న చిత్రాలు అద్భుతాలు సృష్టిస్తుంటాయి. భారీ స్టార్ కాస్ట్, వందల కోట్ల ఖర్చు లేకపోయినా.. కేవలం బలమైన కథ, కథనంతో ప్రేక్షకులను మెప్పించవచ్చని నిరుపిస్తాయి. అయితే ఈ కోవలోనే వచ్చిన గుజరాతీ చిత్రం 'లాలో-కృష్ణ సదా సహాయతే'. కేవలం 50 లక్షల రూపాయల అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన నాటి నుంచే థియేటర్ల వద్ద కాసుల వర్షం కురిపించింది. దీంతో గుజరాత్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. గుజరాతీ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా ఇది అరుదైన రికార్డును సొంతం చేసుకుంది.



## చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ


భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ చరిత్ర సృష్టించింది. టీ20ల్లో అత్యధిక వికెట్లతో దీప్తి రికార్డు నెలకొల్పింది. త్రివేండ్రంలో శ్రీలంకతో జరిగిన ఐదో మ్యాచ్‌లో తను 152వ వికెట్ సాధించింది. నాలుగో మ్యాచ్‌కు ముందు 151 వికెట్లతో ఆస్ట్రేలియా పేసర్ మేఘన్ షట్ రికార్డు సమం చేసిన దీప్తి.. నీలాక్షి డిసిల్వాను ఔట్ చేసి అగ్రస్థానికి దూసుకెళ్లింది. అన్ని ఫార్మాట్లలో అత్యధిక వికెట్ల జాబితాలో దీప్తి మూడో స్థానంలో కొనసాగుతోంది. మూడు ఫార్మాట్లలో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు భారత్‌కే చెందిన ఝులాన్ గోస్వామి పేరిట ఉంది. ఈ మాజీ స్పీడ్‌స్టర్ 355 వికెట్లతో టాప్‌లో ఉండగా.. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్యాథరీన్ సీవర్ బ్రంట్ 335 వికెట్లతో రెండో స్థానం లో కొనసాగుతోంది. దీప్తి శర్మ 334 వికెట్లతో మూడు, ఎలీసా పెర్రీ 331 వికెట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సోఫీ ఎకిల్‌స్టోన్ 323 వికెట్లతో ఐదో ర్యాంక్‌లో నిలిచింది.



## యువ నటి సి.ఎం. నందిని అనుమానాస్పద మృతి

కన్నడ బుల్లితెర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వర్ధమాన నటి, 26 ఏళ్ల సి.ఎం. నందిని బెంగళూరులోని కెంగేరి ప్రాంతంలో తాను నివసిస్తున్న వసతి గృహంలో సోమవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు గుర్తించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన కన్నడ చిత్ర, టెలివిజన్ రంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నందిని మృతి చెందిన గదిలో ఆమె రాసిన ఒక డైరీ నోట్ లభ్యమైంది. ఆ నోట్‌లో ఆమె ఎదుర్కొన్న మానసిక సంఘర్షణ, ఒత్తిడి స్పష్టంగా వ్యక్తమైందని పోలీసులు వెల్లడించారు. 2021లో తన తండ్రి మరణించిన అనంతరం, కారుణ్య నియామకం కింద నందినికి ప్రభుత్వ ఉద్యోగం లభించిందని, అయితే ఆ ఉద్యోగం తనకు ఇష్టం లేదని, నటన మరియు సృజనాత్మక రంగంపైనే తన జీవితం ఆధారపడి ఉందని ఆమె నోట్‌లో పేర్కొన్నట్లు సమాచారం.నటన వైపు కెరీర్‌ను కొనసాగించాలని నందిని కోరుకున్నప్పటికీ, కుటుంబ సభ్యులు మాత్రం స్థిరమైన ప్రభుత్వ ఉద్యోగంలోనే కొనసాగాలని ఆమెపై ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తోంది. తన కెరీర్ ఎంపికలను కుటుంబం అర్థం చేసుకోవడం లేదని, ఇష్టం లేని పనిని బలవంతంగా చేయాల్సి వస్తోందని ఆమె డైరీలో ఆవేదన వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు.


## న్యూ ఇయర్ వాట్సాప్ స్కామ్.. అప్రమత్తంగా ఉండండి!




న్యూ ఇయర్ వేళ సైబర్ నేరగాళ్లు వాట్సాప్ ద్వారా నకిలీ సందేశాలు పంపుతున్నారు. 'హ్యాపీ న్యూ ఇయర్ 2026' వంటి సందేశాలతో వచ్చే లింక్‌లపై క్లిక్ చేస్తే లేదా APK ఫైళ్లను డౌన్‌లోడ్ చేసుకుంటే ఫోన్, బ్యాంక్ ఖాతాలు ప్రమాదంలో పడతాయి. ఈ APK ఫైళ్లు మీ వ్యక్తిగత, ఆర్థిక డేటాను దొంగిలించడమే కాకుండా, OTPలను చదివి, బ్యాంక్ లావాదేవీలు నిర్వహించి, మీ వాట్సాప్ ఖాతాను దుర్వినియోగం చేస్తాయి. పొరపాటున క్లిక్ చేస్తే, వెంటనే యాప్‌ను తొలగించి, ఇంటర్నెట్ డిస్‌కనెక్ట్ చేసి, పాస్‌వర్డ్‌లు మార్చుకుని, బ్యాంకుకు, సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేయాలి.

కదులుతున్న కారులో మహిళపై గంటలపాటూ
గ్యాంగ్‌రేప్.. అనంతరం రోడ్డుపై పడేసి

హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. 25 ఏండ్ల యువతిపై ఇద్దరు వ్యక్తులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. కదులుతున్న కారులో దాదాపు రెండు గంటల పాటూ అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకోగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం సదరు మహిళ తన తల్లితో గొడవపడి స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. రాత్రి 8:30 గంటల సమయంలో తన సోదరికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పింది. మూడు గంటల్లో ఇంటికి వచ్చేస్తానని చెప్పింది. అనంతరం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు రోడ్డుపై వాహనం కోసం ఎదురుచూస్తోంది. అదే సమయంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు మహిళను కారులోకి లాక్కొని వెళ్లిపోయారు. అనంతరం దాదాపు రెండున్నర గంటలపాటూ కదులుతున్న కారులోనే ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో రాజ్‌చౌక్ వద్ద రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. ఈ దారుణ ఘటనలో ఆమె ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావం కూడా అవుతోంది. మహిళ ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆమెకు ఫోన్ చేస్తూనే ఉన్నారు. అయితే, తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో యువతి తన సోదరికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పింది. సమాచారం తెలియగానే కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితురాలిని విషమ పరిస్థితిలో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె ముఖంపై 12 కుట్లు వేశారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సదరు మహిళకు వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే, కొన్ని గొడవల కారణంగా భార్యా భర్తలు ఇద్దరూ విడివిడిగా ఉంటున్నట్లు బాధితురాలి సోదరి తెలిపింది. ఈ మేరకు ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని పట్టుకున్నారు. అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసి, కారును సీజ్ చేశారు.



## దిశా పటాని గ్లామర్ షో

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు.పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి.అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా..? ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆమె.. అందంలో అప్సరస.. కానీ తెలుగులో చేసిన సినిమాలు మాత్రం రెండు సినిమాలే ఒకటి డిజాస్టర్, మరో సినిమా భారీ హిట్. ఆమె ఎవరో కాదు దిశా పటాని. ఈ హాట్ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు.

## కదులుతున్న కారులో మహిళపై గంటలపాటూ గ్యాంగ్‌రేప్.. అనంతరం రోడ్డుపై పడేసి..

హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. 25 ఏండ్ల యువతిపై ఇద్దరు వ్యక్తులు అఘాయిత్యానికి ఒడిగట్టారు. కదులుతున్న కారులో దాదాపు రెండు గంటల పాటూ అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకోగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం సాయంత్రం సదరు మహిళ తన తల్లితో గొడవపడి స్నేహితురాలి ఇంటికి వెళ్లింది. రాత్రి 8:30 గంటల సమయంలో తన సోదరికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పింది. మూడు గంటల్లో ఇంటికి వచ్చేస్తానని చెప్పింది. అనంతరం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ఇంటికి వెళ్లేందుకు రోడ్డుపై వాహనం కోసం ఎదురుచూస్తోంది. అదే సమయంలో కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు మహిళను కారులోకి లాక్కొని వెళ్లిపోయారు. అనంతరం దాదాపు రెండున్నర గంటలపాటూ కదులుతున్న కారులోనే ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో రాజ్‌చౌక్ వద్ద రోడ్డుపై పడేసి వెళ్లిపోయారు. ఈ దారుణ ఘటనలో ఆమె ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. రక్తస్రావం కూడా అవుతోంది. మహిళ ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఆమెకు ఫోన్ చేస్తూనే ఉన్నారు. అయితే, తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో యువతి తన సోదరికి ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పింది. సమాచారం తెలియగానే కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితురాలిని విషమ పరిస్థితిలో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె



ముఖంపై 12 కుట్లు వేశారు. ప్రస్తుతం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సదరు మహిళకు వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే, కొన్ని గొడవల కారణంగా భార్యా భర్తలు ఇద్దరూ విడివిడిగా ఉంటున్నట్లు బాధితురాలి సోదరి తెలిపింది. ఈ మేరకు ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని పట్టుకు న్నారు. అఘాయిత్యానికి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేసి, కారును సీజ్ చేశారు.

# పూజా లెటెస్ట్ క్లిక్

హీరోయిన్ పూజా హెగ్డే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు ఒకప్పుడు వరస సినిమాలు, స్పెషల్ సాంగ్స్‌తో సందడి చేసిన ఈ చిన్నది. ఈ మధ్య కాస్త సైలెంట్ అయ్యిందనే చెప్పాలి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ముద్దుగుమ్మకు సినిమా అవకాశాలు చాలా వరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం ఈ నటి కోలీవుడ్ హీరో విజయ్ దళపతి సరస జననాయగన్ మూవీలో నటిస్తుంది.ఈ సినిమా తర్వాత ఈ బ్యూటీ చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది. అల్లు అర్జున్ సరసన దువ్వాడ జగన్నాథం, అరవింద సమేత, మహర్షి, అలా వైకుంఠ పురం , రాధే శ్యామ్, ఇలా చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ స్టార్ హీరోల అందరి సరసన నటించింది. ఒక లైలా సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ పూజా. ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. సినిమాలు ఫ్లాప్ అయినప్పటికీ , ఈ అమ్మడుకు మాత్రం మంచి అవకాశాలే వచ్చాయి.



## ఏపీలో VB-G RAM G పథకంపై కసరత్తు..
# 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) స్థానంలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన VB-G RAM G పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ కొత్త పథకం యొక్క విధివిధానాలు, ప్రయోజనాలు మరియు అమలు తీరుపై గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు (CS) స్పష్టమైన ఆదేశాలతో కూడిన లేఖలను పంపడం జరిగింది. ఈ నూతన పథకంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రతి పంచాయతీలోనూ ప్రత్యేకంగా గ్రామ సభలు ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. కేంద్రం నుంచి వచ్చిన మార్గదర్శకాల మేరకు, ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో ఈ సభలను నిర్వహించాలని




ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ కమిషనరేట్ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ గ్రామ సభల ద్వారా ప్రజలకు పథకం గురించి వివరించడంతో పాటు, వారి సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారులకు బాధ్యతలు అప్పగించారు. కేవలం అవగాహన సదస్సులకే పరిమితం కాకుండా, ఈ పర్యటనలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఉన్నతాధికారులు సూచించారు. స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ, గ్రామాల్లోని వీధులు, డ్రైనేజీలు మరియు బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసేలా కార్యక్రమాలను రూపొందించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు అందాయి. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు ఈ గ్రామ సభలను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. VB-G RAM G పథకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం మరియు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూడా భాగస్వామ్యం కావాలని, ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ నూతన పథకం గురించి తెలుసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిరిసిల్లలో విషాదం.. పొలం పనులకు వెళ్తూ ప్రమాదవశాత్తు రైతు మృతి

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో బుధవారం ఒక విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన నేవూరి దేవయ్య (65) అనే రైతు వ్యవసాయ పనుల నిమిత్తం తన పొలానికి బయలుదేరాడు. ప్రస్తుతం సాగు పనులు ముమ్మరంగా సాగుతుండటంతో, తన పొలంలో వరి నాట్లు వేయడం కోసం సిద్ధమయ్యాడు. ఈ క్రమంలోనే ఇంటి వద్ద నుండి వరినారును తన మోపెడ్ వాహనంపై వేసుకుని పొలం బాట పట్టాడు. వరినారును మోపెడ్‌పై తరలిస్తున్న క్రమంలో, పొలం వద్దకు చేరుకోగానే ఊహించని ప్రమాదం జరిగింది. బురదగా ఉన్న బాటలో వాహనం అదుపు తప్పడంతో, దేవయ్య ఒక్కసారిగా పొలంలోని బురదలో పడిపోయాడు. వయసు పైబడటం మరియు ప్రమాదం జరిగిన వేగంలో ఊపిరి అందకపోవడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కష్టపడి పని చేసే రైతు ఇలా అకస్మాత్తుగా మరణించడం ఆ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన కొద్దిసేపటి తర్వాత అటుగా వెళ్తున్న ఇతర రైతులు మరియు స్థానికులు బురదలో పడి ఉన్న దేవయ్యను గమనించారు. వెంటనే వారు అక్కడికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆయన మరణించి ఉన్నారు. వెంటనే ఈ విషయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు మరియు గ్రామస్థులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని దేవయ్య మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కోనరావుపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, సాక్ష్యాధారాలను సేకరించారు. కేవలం అదుపుతప్పి పడటం వల్లే మరణించాడా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

## కలుషిత నీరు తాగి ఎనిమిది మంది మృతి..
# 100 మంది పరిస్థితి విషమం

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కలుషిత నీటిని తాగి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ఆసుపత్రి పాలయ్యారు. భగీరత్‌పుర కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. డిసెంబర్ 25 నుంచి 30 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. డిసెంబర్ 25న మున్సిపల్ అధికారులు సరఫరా చేసిన కొళాయి నీటిలో ఓ విధమైన వాసన రావడాన్ని స్థానికులు గుర్తించారు. ఆ నీటిని తాగి పలువురు అస్వస్థతకు గురవడంతో అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న అధికారులు ఆ కాలనీకి చేరుకొని నీటిని పరిశీలించారు. నమూనాలను సేకరించి పరీక్షలకు పంపారు. అస్వస్థతకు గురైన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ పరిస్థితి విషమించి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 100 మందికిపైగా ప్రజలు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, తాగునీటి పైపులైన్లలో మురుగునీరు కలవడంతోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మేయర్ తెలిపారు. ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# తెలుగు రాష్ట్రాల్లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల కఠిన ఆంక్షలు

తెలుగు రాష్ట్రాల్లో 2026 నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధమైంది. యువత క్షణికావేశంలో తప్పులు చేసి ముప్పు తెచ్చుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో 31 రాత్రి నుంచి జనవరి 1 అర్ధరాత్రి దాటే వరకు హుస్సేన్‌సాగర్ చుట్టూ వాహనాల రాకపోకలపై ఆంక్షలు ఉంటాయి. పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఏపీలోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, అసభ్యంగా ప్రవర్తించే వారిపై చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. విజయవాడ బెంజ్ సర్కిల్, కనకదుర్గ ఫ్లైఓవర్లను మూసివేయనున్నారు.

తాగి రోడ్డెక్కారో.. కటకటాలకే.. పోలీసుల హెచ్చరిక

హైదరాబాద్‌లో నేటి నుండి జనవరి మొదటి వారం వరకు 120 ప్రాంతాల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే భారీ జరిమానా, వాహనాల సీజ్, జైలు శిక్ష, లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేసే వారిపై కూడా చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. కొత్త సంవత్సర వేడుకలను క్షేమంగా జరుపుకోవాలని సూచించారు.

## యష్ 'టాక్సిక్' నుంచి
# నయనతార ఫస్ట్ లుక్

'KGF' సిరీస్ వంటి మెగా బ్లాక్‌బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. నేషనల్ అవార్డు విన్నర్ గీతూ మోహన్ దాస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కియారా ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా నయనతార ఫస్ట్‌లుక్‌ను వదిలింది. ఈ సినిమాలో నయనతార గంగా అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నయనతార లుక్ చాలా ఇంటెన్సివ్‌గా ఉంది. యష్ సరసన నయనతార నటిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ కాంబినేషన్ పై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. KGF 2 వంటి భారీ విజయం తర్వాత యష్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఉగాది, గుడి పడ్వా మరియు ఈద్ పండుగల సెలవులను క్యాష్ చేసుకునేలా ఈ డేట్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది.






# ఆర్‌సీబీ, ఢిల్లీకి షాక్

వచ్చే నెల 9 నుంచి ప్రారంభం కాబోయే మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్‌కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లకు షాక్ తగిలింది. ఆ జట్లకు చెందిన ఇద్దరు ఆస్ట్రేలియా క్రికెటర్లు ఎల్లీస్ పెర్రీ (ఆర్‌సీబీ), అన్నాబెల్ సదర్లండ్ (డీసీ) తాజా సీజన్‌కు దూరమయ్యారు. వారిద్దరూ వ్యక్తిగత కారణాలతో ఈ సీజన్ నుంచి వైదొలుగుతున్నట్టు డబ్ల్యూపీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. పెర్రీ స్థానాన్ని బెంగళూరు.. సయాలి సత్ఘరెతో భర్తీ చేయనుండగా క్యాపిటల్స్ జట్టు అన్నాబెల్ ప్లేస్‌లో అలానా కింగ్‌ను తీసుకుంది. లెఫ్టార్మ్ స్పిన్నర్ తారా నోరిస్ (యూపీ వారియర్స్) సైతం దూరమవడంతో ఆమె స్థానంలో యూపీ మరో ఆసీస్ ఆల్‌రౌండర్ చార్లి నాట్‌ను ఎంపికచేసింది. ఇక గత సీజన్ మాదిరిగానే 2026 లోనూ గుజరాత్ జెయింట్స్.. ఆసీస్ ఆల్‌రౌండర్ ఆష్లే గార్డ్‌నర్‌ను తమ సారథిగా కొనసాగించనుంది.



## 6 కిలోల బరువు తగ్గిన
# శ్రేయాస్ అయ్యర్

స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్(Shreyas Iyer) గ్రౌండ్‌లో అడుగుపెట్టడం మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో అతను గాయపడ్డ విషయం తెలిసిందే. క్యాచ్ అందుకోబోయి కింద పడ్డ అయ్యర్‌కు .. కడుపులో మోచేయి వత్తేసింది. దీంతో అతని ప్లీహం(స్ప్లీన్) దెబ్బతిన్నది. దాని నుంచి రక్తస్త్రావం జరిగింది. అయితే ప్రమాదం నుంచి ఇంకా కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్.. న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ ఓ నివేదిక ప్రకారం మాత్రం ప్రమాదం తర్వాత అయ్యర్ సుమారు ఆరు కిలోల బరువు తగ్గినట్లు తెలుస్తోంది. అతని మాంస కణజాలం తగ్గడం వల్ల బరువు చాలా వేగంగా కోల్పోయినట్లు డాక్టర్లు చెబుతున్నారు.



# ఉద్యమకారులతో కలిసి భూ పోరాటానికి సిద్ధం: కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ ఉద్యమకారులతో కలిసి భూ పోరాటానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం హామీని డిసెంబర్ 9లోగా నెరవేర్చకపోతే భూ పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ స్పందన లేకపోవడంతో కరీంనగర్ జిల్లా మానకొండూరులో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి కమ్యూనిస్టు పార్టీల తరహాలో భూ పోరాటం ఆరంభించారు. ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని కవిత ప్రకటించారు. కాగా, అక్టోబరు 25న నిజామాబాద్‌లో 'జాగృతి జనంబాట యాత్ర' ప్రారంభించారు.